# ఆదిలాబాద్-మంచిర్యాల

# సూర్య

www.suryaaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్

గురువారం 18 జులై 2024 , పేజీలు 04






## కనీస అవసరాలు కల్పించండి సార్లు





**తిర్యాణ,17జులై,సూర్య మేజర్ న్యూస్ :** తిర్యాణి మండలంలో వర్షకాలంలో మారుమూల గ్రామాల రోడ్ల పరిస్థితి దయనీయంగా తయారయింది. మండలంలోని కౌటగం గ్రామపంచాయతీలో గల కేరగూడా గ్రామానికి వెళ్లవలసిన రోడ్డు,గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు,బురద మయంగా తయారై, రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. ఇక ఎమర్జెన్సీ పరిస్థితులలో గ్రామపంచాయతీ ట్రాక్టర్లే గిరిజనులకు దిక్కయ్యాయి. ప్రభుత్వాలు మారిన, గిరిజనుల జీవనస్థితిగతులు మారడం లేదంటూ గిరిజనులు వాపోతున్నారు. ఇప్పటికైనా పాలకులు ప్రభుత్వ అధికారులు గిరిజనులపై ప్రత్యేక దృష్టి సారించి గిరి గ్రామాలు అభివృద్ధి దిశగా ప్రయాణించేతట్టు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా




**- ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు**
**-ఎమ్మెల్యే బెజ్జూర్‌లో సుడిగాలి పర్యటన -**
**అటవీ శాఖ అధికారులు పోడు రైతుల జోలికి వెళ్ళకూడదు - పెండింగ్ సమస్యలను అసెంబ్లీలో లేవనెత్తుతా**

**బెజ్జూర్,జూలై 17, సూర్య మేజర్ న్యూస్:** బెజ్జూర్ మండలంలో బుధవారం ఎంఎల్ఏ డా.పాల్వాయి హరీష్ బాబు పర్యటించారు.ఈ సందర్భంగా కుష్ణపల్లి గ్రామానికి చెందిన కొడిపె శంకర్ భార్య ఇటీవలే మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి,కుటుంబానికి అండగా ఉండి ఆదుకుంటామని భరోసా కల్పించారు.అనంతరం ఇందిర్ గాం గ్రామంలో పర్యటించి గ్రామస్తుల పలు సమస్యలను తెలుసుకున్నారు.సోమిని వెళ్లే మార్గంలో ఉన్న ఒర్రెలను పరిశీలించి అటవీ శాఖ అధికారులతో మాట్లాడి అనుమతి తీసుకువచ్చి వంతెన నిర్మించే విధంగా చూస్తామని అన్నారు. సుస్మీర్, సోమిని ,మొగవెల్లి గ్రామాల్లో పర్యటించిన ఎంఎల్ఏకు సోమినిలో హెల్త్ సబ్ సెంటర్ కావాలని కరెంటు సమస్యలు ఉన్నాయని,అలాగే వ్యవసాయానికి కావలసిన త్రీఫేస్ విద్యుత్ కావాలని తెలియజేశారు. మిగితా...3లో

### రెండు సంవత్సరాల కాల పరిమితితో

## గుర్తింపు పత్రం ఇవ్వాలి

**- గుర్తింపు హెూదాను ఫలితాల రోజు నుండే పరిగణించాలి**
**- సిఐటియు మంద నరసింహారావు**



**మందమర్రి టౌన్,జులై27,సూర్య మేజర్ న్యూస్.** కార్మిక గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి ఏడు నెలలు కావస్తున్నా గుర్తింపు పత్రం ఇవ్వకుండా జాప్యం చేస్తున్న సింగరేణి యాజమాన్యం, అధికారికంగా రెండు సంవత్సరాల కాల పరిమితితో ఎప్పుడు గుర్తింపు పత్రం ఇచ్చినా, ఎన్నికల ఫలితాలు వెలువడిన 2023 డిసెంబర్ 12 వ తారీకు నుండే గుర్తింపు హెూదా కాలాన్ని లెక్కించాలని, లేని పక్షంలో కార్మికులు, ఇతర సంఘాలతో కలిసి మరో పోరాటం తప్పదని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు గుర్తింపు హెూదా రెండు సంవత్సరాల నిబంధనకు ఒప్పుకొని, గెలిచాక గుర్తింపు పత్రం కాలపరిమితిపై తప్పుదారి పట్టిస్తున్న ఏఐటీయుసీ విధానాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఎన్నికలకు ముందు డిప్యూటీ లేబర్ కమిషనర్ తో జరిగిన సమావేశంలో గుర్తింపు కాలపరిమితిపై అన్ని కార్మిక సంఘాల అభిప్రాయాన్ని కోరగా 15 సంఘాలలో ఐదు సంఘాలు మాత్రమే నాలుగు సంవత్సరాలు కావాలని కోరగా, మిగతా 11 సంఘాలు రెండు సంవత్సరాలు కావాలని కోరాయని, అట్టి నిర్ణయాన్ని డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ ఢిల్లీ లోని చీఫ్ లేబర్ కమిషనర్ కు పంపగా సెంట్రల్ కోడ్ ఆఫ్ డిసిప్లేన్ ప్రకారం రెండు సంవత్సరాల కాల పరిమితితో ఎన్నికలు నిర్వహించాలని ఆదేశిస్తూ డిప్యూటీ సి ఎల్ సి కి లెటర్ రాశారని తెలిపారు. ఆ తదుపరి జరిగిన సమావేశంలో డిప్యూటీ సిఎల్సి రెండు సంవత్సరాలకే ఎన్నికలు నిర్వహిస్తున్నామని స్పష్టంగా తెలుపడంతో అందుకు అందరూ అంగీకరించిన మేరకే ఎన్నికలకు వెళ్లాడం జరిగిందని అన్నారు. ఈ అసలు వాస్తవాన్ని కప్పిపుచ్చాలని ఎవరు ప్రయత్నం చేసినా కార్మికులను పక్కదారి పట్టించడమే అవుతుందని, ఎన్నికల తదనంతరం ఎఐటియుసి యూనియన్ సింగరేణి యాజమాన్యానికి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క లకు నాలుగు సంవత్సరాల కాలపరిమితితో కూడిన గుర్తింపు పత్రం ఇవ్వమని ఉత్తరాలు రాసి లాబీయింగ్ నడుపుతున్న నేపథ్యంలో, సిఐటియు ఎన్నికల ముందు నిర్ణయించిన ప్రకారం రెండు సంవత్సరాలకే గుర్తింపు పత్రం ఇవ్వాలని ఒక డ్రాఫ్ట్ తయారు చేసి అన్ని యూనియన్లకు పంపించగా దానికి 12 యూనియన్లు అంగీకరించి సంతకాలు చేసి సిఐటియుకు ఇస్తే సిఐటియు ఆ లెటర్లన్నింటిని క్రోడీకరించి డిప్యూటీ సి ఎల్ సి కి, సింగరేణి యాజమాన్యానికి పంపించటం జరిగిందని,ఈ వాస్తవాన్ని మరుగున పరిచే ప్రయత్నం ఎవరు చేసినా దాన్ని కార్మికులతో పాటు అన్ని సంఘాలు తిప్పికొట్టాలని, ఈ విషయంలో వాస్తవాలను కార్మికులు గ్రహించాలని ఆయన కోరారు. మిగితా 2లో

## ఆటో ట్రాలీలో తరలిస్తున్న నిషేధిత గుట్కా పట్టివేత



**వాంకిడి జూలై 17,సూర్య మేజర్ న్యూస్,** మహారాష్ట్ర నుంచి తీసుకువస్తున్న రూ.11.22 లక్షల విలువ గల నిషేధిత గుట్కా పట్టుబడినట్లు ఎస్సై సాగర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన షాహిద్ అనే వ్యక్తి తన టిఎస్ 20టి 4513 నంబరు గల ఆటో ట్రాలీలో మంగళవారం రాత్రి మహారాష్ట్ర వైపు నుంచి వాంకిడి కి వస్తుండగా అనుమానస్పదంగా ఉండటంతో వాంకిడి సమీపంలో జాతీయ రహదారి–363పై పోలీసులు తనిఖీ చేశారు. ట్రాలీలో 30 బ్యాగులు ఉండగా ఒక్కొక్క బ్యాగులో 40 మాజా (నిషేధిత పొగాకు) డబ్బాలు పట్టుబడినట్లు తెలిపారు. గుట్కా బ్యాగులను సీజ్ చేసి నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. అక్రమ దందాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.తనిఖీలో ఏఎస్సైపోషెట్టి,హెడ్‌కానిస్టేబుల్‌శ్యాంరావు,కానిస్టేబుల్ దుర్గప్రసాద్ పాల్గొన్నారు.

సూర్య
గురువారం 18 జులై 2024

## అరిజిన్ డెయిరీ కోసం దుర్గం చిన్నయ్య అమ్మిన భూమిని నష్టపోయిన బాధిత రైతులకు బహుమానంగా ఇస్తాం

**- మాపై దాడి చేసిన వారిపై పోలీసులు రౌడీ షీట్ ఓపెన్ చేయాలి - అరిజిన్ డెయిరీ సీఏవో బోడపాటి షేజల్**




**బెల్లంపల్లి, జూలై 17, సూర్య మేజర్ న్యూస్:**
బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య తమ కంపనీ ఏర్పాటు కొరకు అమ్మిన భూమిని తమ ద్వారా,తమ సంస్థ ద్వారా నష్ట పోయిన బాధిత రైతులకు బహుమానంగా ఇస్తామని అరిజిన్ డెయిరీ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (సీఏవో) బోడపాటి షేజల్ చెప్పారు. బుధవారం రోజున బెల్లంపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అరిజిన్ డెయిరీ సీఈఓ కందిమల్ల ఆదినారాయణతో కలిసి ఆమె మాట్లాడారు.నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని,పాడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలనే ఉద్దేశంతో డెయిరీని ఏర్పాటు చేయాలని సంకల్పించామన్నారు. కానీ దురుద్దేశంతో బీఆర్ఎస్ పార్టీ కి చెందిన బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య తమపై అతని అనుచరులచే దాడులు చేయించి తన అధికారంను ఉపయోగించి పోలీసులచే తప్పుడు కేసులు పెట్టించారని ఆమెఆరోపించారు. తన పైరాళ్లతో దాడులు చేసిన వారిపై పోలీసులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామ శివారులోని సర్వేనెంబర్ 89లో తమకు కంపనీ ఏర్పాటు కొరకు మూడు ఎకరాల భూమి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అమ్మి నట్లు ఆమె వివరించారు. తనపై దాడులు చేసిన గోలి శివ, భీమశంకర్, సాన శ్రావణ్ తదితర వ్యక్తులపై పోలీసులు వెంటనే రౌడీ షీట్ ఓపెన్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. తనకు మాజీ ఎమ్మెల్యే అతని అనుచరులు చేసిన అన్యాయంపై న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని ఆమె స్పష్టం చేశారు. తనకు ఎటువంటి రాజకీయాలు లేవని తనకు పార్టీలకతీతంగా అందరు మద్దత్తు తెలిపారని పేర్కొన్నారు. పాడి రైతుల కోసం త్వరలో అరిజిన్ డెయిరీని తిరిగి ప్రారంభించనున్నట్లు ఆమె తెలిపారు.ఈ సమావేశంలో ఆర్ ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

**టార్గెట్ బాల్ అంతర్జాతీయ స్థాయిలో**

## పాల్గొన్న బాలికకు సన్మానం

**తలమడుగు,జూలై 17సూర్య మేజర్ న్యూస్:**
అంతర్జాతీయ స్థాయిలో టార్గెట్ బాల్‌లో తమ జట్టు తృతీయ స్థానంలో నిలిచి కాంస్య పథకం సాధించడానికి తన వంతు ప్రతిభ కనపర్చి జట్టు గెలుపులో కీలక పాత్ర వహించిన సాత్వికను కజ్జర్ల గ్రామస్తులు బుధవారం సన్మానించారు. నేపాల్ రాజధాని ఖాట్మండు లో జరిగిన టార్గెట్ బాల్ పోటీలో పాల్గొని స్వగ్రామమైన కజ్జర్ల కు చేరుకున్న ఆమెను స్వాగతించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ బోథ్ నియోజకవర్గ అధికార ప్రతినిధి మొట్టె కిరణ్ కుమార్ సాత్విక తండ్రి మునిగంటి శ్రీనివాస్ అశోక్ ప్రమోద్ సుభాష్ సుధేన్న సంతోష్ వెంకట్ రెడ్డి సాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



**బాలుర డిగ్రీ కళాశాల తరగతుల నిర్వహణకు చర్యలు**
**- జిల్లా కన్వీనర్ సేరు శ్రీధర్**

**మంచిర్యాల,జూలై 17, సూర్య మేజర్ న్యూస్ :**
మహాత్మా జ్యోతిభా పూలే బాలుర డిగ్రీ కళాశాలల తరగతుల నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కన్వీనర్ సేరు శ్రీధర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం 17 మహాత్మా జ్యోతిభా పూలే డిగ్రీ కళాశాలలు ఏర్పాటులో భాగంగా మంచిర్యాలలో బాలుర డిగ్రీ కళాశాలను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. విద్యా సంవత్సరంలో 8 కోర్సులలో 320 అడ్మిషన్స్‌లో ప్రవేశానికి కామన్ ఎంట్రన్స్ నిర్వహించి ప్రవేశాల కోసం మెరిట్ లిస్ట్‌లు ప్రకటించి,తక్షణ ప్రవేశాలు నిర్వహించిన సమయంలో 17 అడ్మిషన్స్ రావడంతో డిగ్రీ మొదటి సంవత్సరం తరగతులు ఈ విద్యా సంవత్సరానికి గాను నిర్మల్‌లో నిర్వహించాలని,వచ్చే విద్యా సంవత్సరానికి మంచిర్యాలలో డిగ్రీ కళాశాల కొరకు తగిన భవనాన్ని గుర్తించి తరగతులు స్థానికంగా అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

## నేటి నుండి రుణమాఫీ సంబరాలు

**జన్నారం, జూలై 18 ,సూర్య మేజర్ న్యూస్ :**



లక్ష లోపు రుణాలు ఈనెల 18 నుంచి ప్రారంభించడం జరుగుతుందని వ్యవసాయ అధికారి కస్తూరి సంగీత తెలిపారు. బుధవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జన్నారం మండలం పొనకల్ రైతు వేదికలో రుణమాఫీ సంబరాలు సాయంత్రం మూడు గంటలకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లాంచనంగా ప్రారంభించి లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడుతారని రైతు వేదిక ద్వారా రైతులు ఈ కార్యక్రమాన్ని వీక్షించవచ్చని అలాగే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రుణమాఫీ రైతుల ఖాతాలకు నేరుగా డబ్బులు జమ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు రైతులు రైతు వేదిక సమావేశానికి హాజరుకావాలని కస్తూరి సంగీత కోరారు.

**సుద్ద వాగులో పడి ఎద్దు మృతి**

**భైంసా,జూలై 17,సూర్య మేజర్ న్యూస్**



భైంసా మండలం బోర్గావ్ గ్రామంలోని సుద్ద వాగులో పడి ఎద్దు మృతి చెందింది.ఈ సందర్భంగా రైతు జోగ్దాండే రాందాస్ మాట్లాడుతూ ఇటీవలే సుద్ద వాగు పై చెక్ డ్యామ్ నిర్మించడం వల్ల నీరు అధిక మొత్తంలో జమ కావడం వల్ల పశువులకు ఇబ్బందిగా మారి మృత్యువాత పడుతున్నాయని అన్నారు.వెంటనే ప్రభుత్వం స్పందించి తనకు నష్టపరిహారం అందేలా కృషి చేయాలని వేడుకున్నారు.

**నూతన ఎస్సైకి ఘనంగా సన్మానం**

**లోకేశ్వరం,జూలై 17,సూర్య మేజర్ న్యూస్**
లోకేశ్వరం మండల పోలీస్ స్టేషన్‌కు నూతనంగా వచ్చిన ఎస్ఐ సక్రియా నాయక్‌ను మా అమ్మానాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ యం.ఆంజనేయులు శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకులు సంటెన్న,లస్మన్న పాల్గొన్నారు.




**రెండు సంవత్సరాల కాల పరిమితితో**

# గుర్తింపు పత్రం ఇవ్వాలి

**- సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు**

**మొదటి పేజీ తరువాయి...**
గుర్తింపు పత్రం ఇవ్వకుండానే ఇప్పటికే అధికారిక కార్యక్రమాలలో సింగరేణి యాజమాన్యం ఏఐటియుసిని గెలిచిన సంఘంగా, ఐఎన్టీయూసిని ప్రాతినిధ్య సంఘంగా అన్ని కార్యక్రమాలలో ఆహ్వానిస్తూ విరుద్ధంగా చర్యలు చేపడుతున్నదని ఇది సరైన పద్ధతి కాదని, ఇలా జాప్యం చేసుకుంటూ పోయి గుర్తింపు పత్రం ఇచ్చిన నాటి నుండే కాల పరిమితిని లెక్క కట్టాలని తద్వారా గతంలో లాగే ఎక్కువ కాలం గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలను కొనసాగించే విధానాన్ని అనుసరిస్తున్నందున ఎన్నికలు జరిగిన రోజు నుండి గుర్తింపు కాలాన్ని లెక్కించాలని ఆయన డిమాండ్ చేశారు. గుర్తింపు పత్రం ఇవ్వటంలో జాప్యానికి ఏఐటియుసి, సింగరేణి యజమాన్యమే ప్రధాన బాధ్యతని మంద నరసింహారావు పేర్కొన్నారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం వెంటనే రెండు సంవత్సరాల కాల పరిమితితో గుర్తింపు పత్రం ఇవ్వాలని, అందుకు భిన్నంగా సింగరేణి యాజమాన్యం నాలుగు సంవత్సరాల కాల పరిమితితో గుర్తింపు పత్రం ఇస్తే గనక దానికి పూర్తి బాధ్యత సింగరేణి యాజమాన్యమే వహించాల్సి వస్తుందని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు హెచ్చరించారు.

## భక్తిశ్రద్ధలతో మొహరం పండుగ

**బెజ్జూర్,జూలై 17సూర్య మేజర్ న్యూస్:**
బెజ్జూర్ మండల కేంద్రంలోతో పాటు పలు గ్రామాల్లో ప్రజలు



బుధవారం మొహరం పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా గోల్కొండ మస్జిద్ సొసైటీ ఆధ్వర్యంలో ఈరోజు మొహర్రం పండుగను పురస్కరించుకొని బస్టాండ్ ఏరియాలో షర్బత్ పంపిణీ చేశారు. అనంతరం సాయంత్రం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు అమీరుద్దీన్,సభ్యులు మతీన్,ఖమురుద్దీన్,తాజుద్దీన్,యూసుఫ్ అలీ ఖాన్,జావిద్ అలీ ఖాన్,ఇబ్రహీం పాల్గొన్నారు.

**కడెంలో...**
మొహరం పండుగ వేడుకలు నిర్మల్ జిల్లా కడెం మండలంలోని దర్శాజీపేట్, మాసాయిపేట, ఎలగడప గ్రామలతో పాటు మండలంలోని పలు గ్రామలలో ఘనంగ నిర్వహించారు. ఈ సందర్భంగా మొహరం ఉత్సవ నిర్వాహకులు పిరీల సవారీలను ప్రత్యేక వస్త్రాలతో అలంకరించి పూజలు నిర్వహించి గ్రామాల్లోని పురవీధులగుండ సవారీల ఊరేగింపు నిర్వహించారు. మొహరంను పురస్కరించుకొని భక్తులు సవర్లను దర్శించుకొని, ముడుపులు కట్టి మొక్కులు చెల్లించుకున్నారు. గత రాత్రి గ్రామాల్లోని పీర్ల గుండం వద్ద భారీ సంఖ్యలో సవార్లను దర్శించుకొని భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. ఏటా మొహరం పండుగను కుల మతాలకతీతంగా ఘనంగా నిర్వహించడం ఆయా గ్రామాల్లో ప్రత్యేకం. పీరీల పండగ ఉత్సవాలతో గ్రామలలో పూర్తిగా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.



# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## - ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు

**మొదటి పేజీ తరువాయి...**

పాత సోమిని గ్రామంలో శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా గిరిజన శాఖ అధికారులతో మాట్లాడి పాఠశాల భవన నిర్మాణానికి కృషి చేస్తానని గ్రామస్తులకు ఎంఎల్ఏ తెలిపారు. పోడు భూముల సమస్య విద్యుత్ సమస్య ఉందని పాపన్ పేట,హేటిగూడ గ్రామస్తులు తెలపడంతో పోడు భూముల సమస్యలు చాలావరకు పరిష్కరించామని,అటవీశాఖ అధికారులు పోడు రైతుల జోలికి వెళ్లకుండా రైతులను వారి భూములను చేసుకోనివ్వాలని అన్నారు.సులుగుపల్లి గ్రామంలో సీసీ రోడ్లు,విద్యుత్తు,త్రాగునీరు సమస్యలను గ్రామస్తులు తెలపడంతో వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.నియోజకవర్గంలోని ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్నా తనకు తెలియజేయాలని సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఎంఎల్ఏ అన్నారు.బెజ్జూర్ మండలంలో ఉన్న పెండింగ్ సమస్యలైన



విద్యుత్,తాగునీరు,అటవీ అనుమతులు లేక రహదారుల నిర్మాణంలో జాప్యం కావడం,పోడు భూముల సమస్య తదితర సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.వెనుకబడిన కొమరం భీం జిల్లాకు ప్రత్యేక నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి అన్ని పథకాలను వారి నియోజకవర్గాలకు మళ్లించుకుంటున్నారని ఇది అన్యాయమని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి పాటుపడాలని బెజ్జూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఎల్ఏ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఏ వెంట ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్లానింగ్ కమిటీ బోర్డ్ మెంబర్ కొండ్ర మనోహర్గౌడ్,మాజీ ఎంపీపీ కొప్పుల శంకర్,మాజీ సర్పంచులు లింగాల శంకరయ్య,వసీ ఉల్లా ఖాన్,గూడ రాకేష్, నాయకులు రాజారాం, సామల తిరుపతి ,శ్రీనివాస్, నీలేష్, రమేష్,గడ్డం రాజేష్,నికాడి రమేష్,సంతోష్,కృష్ణ,మహేందర్,గోపాల్ పాల్గొన్నారు.

### తెలంగాణ ఉద్యమకారులకు

# నామినేట్ పదవులలో అవకాశం ఇవ్వాలి

## -లోకేశ్వరం మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు సంటెన్న

**లోకేశ్వరం,జూలై 17,సూర్య మేజర్ న్యూస్**

లోకేశ్వరం మండలం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో మంగళవారం రాజురా గ్రామంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా లోకేశ్వరం మండల ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు సంటెన్న మిగతా ఉద్యమకారులతో కలిసి తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల సమర్పించిన తరువాత మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం వెంటనే గుర్తించాలని,అదేవిధంగా ప్రభుత్వం నామినేట్ పదవులలో వారికి అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా కోరడం జరిగింది. అలాగే తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమించిన ఉద్యమకారుల గ్రామ కమిటీలను ప్రతి గ్రామంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా నాయకులు చాకేటి లస్మన్న,లోకేశ్వరం మండల ప్రధాన కార్యదర్శి ఎం. ఆంజనేయులు, రాములు, నాయకులు ముత్తా గౌడ్, రమేష్, పోతన్న,నవీన్,ప్రవీణ్,అనిల్,మిగతా గ్రామస్తులు పాల్గొన్నారు.



## భైంసాలో ఘనంగా ఏకలవ్యుని జయంతి వేడుకలు





**భైంసా,జూలై 17, సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని నర్సింహానగర్‌లో ఎరుకల కుల సంఘం ఆధ్వర్యంలో ఏకలవ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పాల్గొని జెండా ఆవిష్కరించి,ఏకలవ్యుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గురుభక్తికి మంచి నిదర్శనం ఏకలవ్యుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎరుకల సంఘం జిల్లా నాయకులు నారాయణ మాట్లాడుతూ ఎరుకల సమాజం పై ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని,కుల వృత్తి అంతరించి పోతున్న కాలంలో పనులు లేక చాలా ఇబ్బంది పడాల్సి వస్తుందని,వెంటనే ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు. అదేవిధంగా విగ్రహ ఏర్పాటు,సంఘ భవనం నిర్మాణం,ప్రభుత్వ ఉద్యోగులకు ప్రమోషన్ల కోసం సహకరించాలని ఎంఎల్ఏ ను కోరారు. జన సేన పార్టీ నిర్మల్ జిల్లా నాయకులు సుంకేట మహేష్ బాబు ఏకలవ్యుడి చరిత్రను కొనియాడారు. ఎరుకల సమాజానికి అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, సోలంకే భీమ్ రావు జెడ్పీటీసీ,తెలంగాణ జెఎసి చైర్మన్ ముష్కం రామ కృష్ణ గౌడ్,ఆర్ఎస్ఎస్ సంఘ్ నాయకులు దామోదర్,వేణు,కౌన్సిలర్ తోట విజయ్,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు తాలోడ్ శ్రీనివాస్,బిజెపి టౌన్ అధ్యక్షులు మల్లేష్,ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణ,షేర్ల పోశెట్టి,శేష రావు,సుభాష్,గజ్జు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### బెల్లంపల్లిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

# చిత్రపటానికి పాలాభిషేకం

**బెల్లంపల్లి, జూలై 17, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి మండల అనుభవ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి బెల్లంపల్లి కాంట చౌరస్తాలో పాలాభిషేకం చేయడం జరిగింది. ముఖ్యమంత్రి నిన్న అధికారులతో ఆర్ఎంపి, పిఎంపి వైద్యుల శిక్షణ మరియు సర్టిఫికెట్ల విషయం అధికారులతో చెప్పి జీవో తయారుకు ప్రణాళిక నిర్వహించామని చెప్పినందుకు వారికి బెల్లంపల్లి మండలం తరపున ప్రత్యేకత కృతజ్ఞతలు తెలియజేస్తూ పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మండల అధ్యక్షులు వడ్లకొండ దశరథం, సెక్రెటరీ ముసం శ్రీనివాస్, ట్రెజరీ గుండా రాజేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల రవి, సీనియర్ వైద్యులు బ్రహ్మానందం, లక్ష్మణ చారి, ఆడెపు వెంకటేశం, రాజశేఖర్, తిరుపతి, బిశ్వాస్, జోసెఫ్ రాజు తదితరులు పాల్గొన్నారు.



## ఆశ్రమ పాఠశాలలో దోమల మందు పిచికారి

**వాంకిడి, జులై 17,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని వెలిగి గ్రామంలోని ఆశ్రమ పాఠశాలలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆరోగ్య



విద్య, పరిసరాల శుభ్రత, అంటు వ్యాదులపై అవగాహన కల్పించారు. తరగతి గదులలో దోమల మందు పిచికారి చేశారు. పాఠశాల ఆవరణలో డ్రైడే నిర్వహించి పిల్లలకు వైద్య పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఇ ఓ పెందూర్ రవిదాస్, హెచ్ఎం మారుతి, ఏఎన్యాం రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## తొలి ఏకాదశి సందర్భంగా పలు ఆలయాలను దర్శించుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్



**ఆదిలాబాదు,17జులై,సూర్య మేజర్ న్యూస్**

తొలి ఏకాదశి సందర్భంగా నెరడిగొండ మండలంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయాన్ని , శివాలయాన్ని బుధవారం బోథ్ శాసన సభ్యులు అనిల్ జాధవ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. వీరి వెంట విడిసి చైర్మన్ రవీందర్ రెడ్డి ఉన్నారు.

### హరితహారం (వన మహోత్సవం) కార్యక్రమంలో

# పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

## - అడ్మిషన్ల కొరకు గిరిజన గ్రామాలకు వెళ్లాలని ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే సూచన

**ఆదిలాబాదు,17జులై,సూర్య మేజర్ న్యూస్**

భీంపూర్ మండలంలోని అందర్బంద్ గ్రామానికి విచ్చేసిన బోథ్ శాసన సభ్యులు అనిల్ జాధవ్ గ్రామంలో ఉన్న ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన హరితహారం (వన మహోత్సవం) కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే అనిల్ జాధవ్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించి సమయానికి ఆహారం అందుతుందా అని డైలీ మెను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేస్తూ



ఆహారంతో పాటు నాణ్యమైన విద్య అందించాలని అన్నారు. అలాగే అడ్మిషన్ల కొరకు గిరిజన గ్రామాలకు వెళ్లి అడ్మిషన్లు చేపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, మండల కన్వీనర్ నాగయ్య, మాజీ ఎంపిపి సంతోష్, ప్రీతం రెడ్డి,అనిల్, గోవర్ధన్ యాదవ్,మాజీ సర్పంచులు లింబాజి,లస్మన్న, కల్చప్ యాదవ్,మాజీ ఎంపీటీసీ మహేందర్,నితిన్,స్వామి,ఆఫ్రోజ్, నాగిరెడ్డి, అశ్విన్,రౌఫ్, శంకర్, అజయ్ దేవేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రేత అరెస్టు

**- 1.1 కిలోల గంజాయి స్వాధీనం**

**- బెల్లంపల్లి ఏసిపి రవికుమార్**

**మందమర్రి టౌన్, జులై 17, సూర్య మేజర్ న్యూస్**

మందమర్రి పట్టణంలోని చెంచు కాలనీకి చెందిన గుర్రాల అనిత



నిషేధిత గంజాయి అమ్ముతుండగా అరెస్టు చేసి,నిందితురాలి నుండి 1.1 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నామని బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ తెలిపారు.బుధవారం మందమర్రి సర్కిల్ పోలీస్ స్టేషన్ లో సీఐ కే శశిధర్ రెడ్డి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ మాట్లాడుతూ మందమర్రి పట్టణంలోని విద్యానగర్‌కు చెందిన గుర్రాల అనిత అనే మహిళ తక్కువ కాలంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే దురాశతో ప్రభుత్వ నిషేధిత గంజాయిని విక్రయించాలని నిర్ణయించుకొని, పట్టణంలోని విద్యానగర్‌కు చెందిన మక్కల గంగాధర్ అనే యువకుడికి కొంత నగదు ఇచ్చి చంద్రపూర్‌కి వెళ్లి రెండు కిలోల గంజాయి తీసుకురమ్మని కోరగా,అతను తీసుకువచ్చి అనితకి అందజేశాడని తెలిపారు.అనిత దగ్గరికి వచ్చే కొంతమంది గుర్తు తెలియని వినియోగదారులకి ఒక్కొక్క ప్యాకెట్ 300 రూపాయల చొప్పున అమ్మి లాభాలు పొందేదని,బుధవారం నమ్మదగిన సమాచారం మేరకు గుర్రాల అనిత నివాస పరిసర ప్రాంతాలలో తనిఖీ చేయగా ఆమె వద్ద ఒక 1 కిలో 100 గ్రాముల గంజాయి లభించిందని,అట్టి అట్టి గంజాయిని స్వాధీన పరచుకొని గుర్రాల అనితను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని తెలిపారు. బెల్లంపల్లి సబ్ డివిజన్ ప్రజలు ప్రభుత్వ నిషేధిత గంజాయిని విక్రయించినా,రవాణా చేసిన,కొనుగోలు చేసి సేవించిన వారిపై కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని,అలాగే షీట్ కూడా ఓపెన్ చేయడం జరుగుతుందని బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ హెచ్చరించారు.మంచిర్యాల డిసిపి సూచన మేరకు,బెల్లంపల్లి ఏసిపి ఆధ్వర్యంలో నేరస్తురాలుతో పాటు గంజాయిని పట్టుకున్న మందమర్రి సీఐ కే శశిధర్ రెడ్డి,ఎస్ఐ ఎస్ రాజశేఖర్,హెడ్ కానిస్టేబుల్ రాము, మహిళ హెడ్ కానిస్టేబుల్ పద్మ, హోంగార్డ్ అధికారి ఉమలను రామగుండం సిపి ఎం శ్రీనివాస్ ప్రత్యేకంగా అభినందించారు.

## సీఎం చిత్రపటానికి ఆర్ఎంపి వైద్యులు క్షీరాభిషేకం

**మందమర్రి టౌన్, జులై 27, సూర్య మేజర్ న్యూస్.**

ఆర్ఎంపీ లు, పీఎంపీలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఆర్ఎంపీ, పీఎంపీ లు క్షీరాభిషేకం నిర్వహించారు. బుధవారం సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘం పట్టణ అధ్యక్షుడు కట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్ఎంపీ క్లినిక్ లపై ఐఎంఎ నేషనల్ కౌన్సిల్ సభ్యులు దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయడంతో, ఉపాధి కోల్పోయి మానసికంగా ఎంతో కృంగి పోయామని, ఈ తరుణంలో మా బాధను అర్థం చేసుకున్న సిఎం ఆర్ఎంపీలకు ప్రభుత్వం శిక్షణ అందించి, సర్టిఫికెట్ ఇవ్వాలని కలెక్టర్లకు ఆదేశించారని, సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం హర్షనీయమని పేర్కొన్నారు. గతంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి సీఎం గా ఉన్నప్పుడు కూడా ఆర్ఎంపి లకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్ ఇవ్వడం జరిగిందని, అనంతరం తిరిగి అదే ఆనవాయితీని రేవంత్ రెడ్డి కొనసాగించడం శుభ సూచకమని, రేవంత్ రెడ్డికి మేమంతా రుణపడి ఉంటామని వారు పేర్కొన్నారు. తమ సమస్యల పరిష్కారానికి చొరవ చూపిన నేపథ్యంలో ధన్యవాదాలు తెలుపుతూ సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గాదాసు శంకరయ్య, ప్రధాన కార్యదర్శి గాజుల శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ మంద తిరుమల్ రెడ్డి, కోశాధికారి ఆయిల్ల లక్ష్మణ్, గౌరవ అధ్యక్షులు గోనే గోవర్ధన్, ఉపాధ్యక్షులు చింతల పోశం, మతిన్ ఖాన్, ఖాన్ సాబ్, సాంబమూర్తి, వేముల నర్సయ్య, ఆరే రాజేశం, దామోదర్, ఐలేని రాజు, ఆర్ఎంపీ సభ్యులు పాల్గొన్నారు.

**వీడియో, ఫోటో గ్రాఫర్స్ ఎక్స్పో కార్యక్రమాన్ని**

# సద్వినియోగం చేసుకోవాలి



**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

తెలంగాణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హైదరాబాదులో జరుగుతున్న ఫోటో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్ లను ఖానాపూర్ పట్టణంలోని లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవాలయం లో బుదవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు అయిట్ల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 26, 27, 28 తేదీలలో హైదరాబాదులో జరిగే ఇట్టి ఎక్స్పో సదవకాశాన్ని వీడియో అండ్ ఫోటోగ్రాఫర్స్ అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు జిల్లా ప్రధానకార్యదర్శి చింతామణి శ్రీనివాస కృష్ణ స్వామి,సీనియర్ ఫోటోగ్రాఫర్ పడిగెల కాశీనాథ్, జిల్లా కుటుంబ భరోసా ఇంచార్జ్ బాంబే స్టూడియో గంగాధర్ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సగ్గం వంశీ ,ఖానాపూర్ మండల అధ్యక్షులు గుగ్గిళ్ల ఎల్లయ్య ఉపాధ్యక్షులు పెద్ది నర్సయ్య,కోశాధికారి జంజిరాల రాజేష్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలిగేటి మల్లేష్ ,కోర్ కమిటీ అధ్యక్షులు లవకుమార్ ,దోనకంటి శ్రీనివాస్ ,తలారి సాయికుమార్ ,సత్యం,గౌరీకర్ రాజు ,పులి శ్రీనివాస్,కశావేని నాగరాజు, ఇసారపు నవీన్, మదిరె సతీష్, రామ్మతుల నవీన్ ,సుమన్ , శ్రీకాంత్, నవీన్,గాండ్ల రాజశేకర్, నాగావాత్నాగరాజు, షేక్ ముజాహిద్, గుమ్ముల రవితేజలు పాల్గొన్నారు.

**ఆదివాసీ రైతులందరికీ**

## 2 లక్షల రూపాయల రుణమాఫి చేయాలి

**తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన సహాయ కార్యదర్శి మడవి గణపతి డిమాండ్.**



**జైనూర్ జులై17 సూర్య మేజర్ న్యూస్**

జైనూర్ మండల కేంద్రములో బుదవారం విలేకరుల సమావేశం లో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన సహాయ కార్యదర్శి మడవి గణపతి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రెండు లక్షల రుణ మాఫీ రైతులకు చేస్తున్న సందర్భంగా ఆదివాసీ రైతన్నలకు అందరికీ రుణ విముక్తి చేయాలి. గత ప్రభుత్వం చాలా మంది ఆదివాసీ గిరిజన రైతులకు రుణమాఫి చేయాలే.కొందరికే నాంకే వస్తే చేసినారు.తర్వాత చేతులు దులుపుకున్నారు. అలా కాకుండా బ్యాంకులో లోన్ తీసుకున్న రైతులను సదా సిదా కాకుండా అందరినీ గుర్తించి ఆదివాసీ రైతున్నలకు రుణ మాపి చేయాలని ప్రభుత్వంని కోరుతున్నాము. ఇలా గతంలో ప్రభుత్వంలు చాలా చుసినం రైతు రుణ మాపి విషయంలో ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ఆదివాసీ రైతులకు చాలా అన్యాయం జరిగింది.ఇక నైన ప్రతి రైతన్న కు అన్యాయం కాకుండా అందరిని గుర్తించి రైతన్నలకు రుణ విముక్తి చేయాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మడవి గణపతి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ చేసినారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో బాసర జోన్ ఫారెస్ట్ అధికారి పూజలు





నిర్మల్ జులై 17, సూర్య మేజర్ న్యూస్

నిర్మల్ జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బాసర జోన్ ఫారెస్ట్ అధికారి శర్వానన్ బుధవారం కుటుంబ సమేతంగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ ఆమెడ శ్రీధర్ ఆయనకు స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం వేద పండితులు వారిని ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఇందులో కమిటీ సభ్యులు అయ్యన్నగారి శ్రీనివాస్, దేవేందర్ గౌడ్, గంగాధర్ తదితరులున్నారు.

## దేవరకోట ఆలయంలో అదనపు కలెక్టర్ పూజలు

**నిర్మల్ జులై 17, సూర్య మేజర్ న్యూస్**

తొలి ఏకాదశిని పురస్కరించుకొని నిర్మల్ జిల్లా కేంద్రంలోని అతి పురాతనమైన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవరకోట ఆలయంలో



బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ కుటుంబ సమేతంగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం వేద పండితులు వారిని ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఇందులో ఆలయ చైర్మన్ ఆమెడ శ్రీధర్, ధర్మకర్తలు పాల్గొన్నారు.

## ఆశ వర్కర్లకు మూడు రోజుల సెలవులు ఇవ్వాలి

**నిర్మల్ జులై 17, సూర్య మేజర్ న్యూస్**



నిర్మల్ జిల్లాలో పనిచేస్తున్న ఆశ వర్కర్లకు మూడు రోజుల సెలవులు ఇవ్వాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ధనరాజ్ కు ఆశ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం వినతిపత్రం అందజేశారు.ఆశ వర్కర్ల వేతనాల పెంపు, సమస్యల పరిష్కారానికి ఈనెల 18న ఎమ్మెల్యేలకు, 20న జిల్లా కలెక్టర్ లకు

వినతి పత్రాలు, 30న చలో హైదరాబాద్ కార్యక్రమాలు ఉన్నందున మూడు రోజులు సెలవు మంజూరు చేయాలని యూనియన్ గౌరవాధ్యక్షురాలు సుజాత కోరారు.

## మొహర్రం సందర్భంగా బెల్లంపల్లిలో షర్బత్ పంపిణీ

**బెల్లంపల్లి టౌన్ జులై 17 సూర్య మేజర్ న్యూస్,**

బెల్లంపల్లిలోని కాంట చౌరస్తా వద్ద మొహర్రం పండుగను పురస్కరించుకొని పట్టణానికి చెందిన ఆటో డ్రైవర్ ముక్తర్ ఆధ్వర్యంలో షర్బత్ పంపిణీ చేశారు. మొహరం అతి పవిత్రమైనదిగా,పరిగణించబడుతుందన్నారు. మొహర్రం పండుగను



కులమతాలకు అతీతంగా ఘనంగా జరుపుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ లీడర్ కట్ల రామ్ కుమార్ మాట్లాడుతూ కేవలం ముస్లింలు మాత్రమే కాకుండా హిందువులు కూడా ఈ పండుగను చేసుకుంటారు. చాలా భక్తిశ్రద్ధలతో ఈ పది రోజుల పాటు ప్రత్యేక పూజలు చేస్తారు. మరికొన్ని చోట్ల అయితే పది రోజుల పాటు పెద్దపుల వేషాలు వేస్తూ ఊరంతా తిరుగుతూ ముస్లింలతో పాటు హిందువులు కూడా కలుపుకుని ఈ పండుగ జరుపుకుంటారని తెలియజేశారు. మత సామరస్యం చాటే పండుగ అందరూ ఒక్కటే అని, తెలియజేసే గొప్ప పండుగ అని ఆయన తెలియజేశారు. అదేవిధంగా, ఆటో డ్రైవర్లు ఆటోలో ప్రయాణం చేసే ప్రయాణికులు ప్రజలు అందరూ బాగుండాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు కట్ల రామకుమార్ యూనియన్ నాయకులు ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి చెన్నూర్ దళిత్ యూత్ అసోసియేషన్ పరామర్శ

**మందమర్రి టౌన్, జులై 17, సూర్య మేజర్ న్యూస్.**

ఇటీవల మందమర్రి గాంధీనగర్ లో జరిగిన పాము కాటుకు గురై మృతి చెందిన చిన్నారి బాబు జాన్సన్ కుటుంబాన్ని బుధవారం కోటపల్లిలోని వారి గృహానికి వెళ్లి వారిని పరామర్శించి, ఆర్థిక సహాయం అందించి, రానున్న రోజుల్లో వారికి అండగా ఉంటామని ధైర్యం కల్పించిన చెన్నూర్ దళిత్ యూత్ అసోసియేషన్ సభ్యులు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ దళిత్ యూత్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ ఆకారం రమేష్, అధ్యక్షులు మంతెన సుమన్, ఉపాధ్యక్షులు గాలిపెల్లి సురేందర్, ప్రధాన కార్యదర్శి వేణు, కోశాధికారి వేల్పుల కిరణ్, జాయింట్ సెక్రెటరీ తిరుపతి, కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్, కన్నూరి రాంబాబు, డిజె స్వామి తదితరులు పాల్గొన్నారు.